జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం | 17 | నవంబర్ | 2024 ◆ పేజీలు : 7

# పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగ్గా అమలు చేయాలి

ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



2లో...



# గ్రూప్-3 పరీక్ష నిర్వహణకు... పకడ్బందీ చర్యలు

56 కేంద్రాలలో 26 వేలా 415 మంది అభ్యర్థులు పరీక్ష రాసేందుకు ఏర్పాట్లు

17న 2 సెషన్స్, 18న ఉదయం గ్రూప్ -3 పరీక్షల నిర్వహణ

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్ బ్యూరో, నవంబర్ 16, (ప్రజాజ్యోతి)*

జిల్లాలో ఈనెల 17, 18 తేదీల్లో నిర్వహించనున్న గ్రూప్ – 3 పరీక్షలు సజావుగా జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. ఈ మేరకు పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్, రూట్ అధికారులు, ప్రాంతీయ కో–ఆర్డినేటర్లకు పలు మార్గదర్శకాలు జారీ చేశారు. జిల్లాలో గ్రూప్ 3 పరీక్ష ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయం చేసుకుంటూ పారదర్శకంగా పరీక్షను నిర్వహించాలని అన్నారు. పరీక్షల నిర్వహణలో ఎటువంటి సమాచారం, సహాయం కావాలన్నా వెంటనే ప్రాంతీయ కో–ఆర్డినేటర్ల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లు, శాఖాధికారులు, రూట్ అధికారులు, రీజనల్ కోఆర్డినేటర్ లతో సమన్వయంతో ఉండాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలోని ప్రతి హాల్ లో 24 మంది అభ్యర్థులకు సీటింగ్ అరేంజ్మెంట్, నిబంధనల మేరకు చేయాలని అన్నారు. కిటికీలు, కాంపౌండ్ వాల్ ల వద్ద ఎటువంటి తప్పులు జరగకుండా భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. కిటికీల వద్ద, పరీక్షా హాళ్లలో ఉన్న చెత్త, స్టడీ మెటీరియల్, పోస్టర్లు పూర్తిస్థాయిలో తొలగించాలని అన్నారు. పరీక్షా కేంద్రానికి కేటాయించిన అభ్యర్థుల సంఖ్య మేరకు కావాల్సిన ఫ్రిస్కింగ్ సిబ్బందినీ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి మాత్రమే లోపలికి అనుమతించాలని అన్నారు. మహిళా అభ్యర్థులను చెక్ చేసేందుకు మహిళా సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు. గది నెంబర్, త్రాగునీరు, టాయిలెట్లు, పరీక్ష హాల్స్ ఎక్కడ ఉన్నాయో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. నవంబర్ 17 ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12–30 గంటల వరకు,

మిగతా 2లో...



# మండల కేంద్రంలో దొంగల బీభత్సం


- రెండు నగల షాపులలో చోరీ
- 34 తులాల వెండి ఎత్తుకెళ్లిన దొంగలు



2లో...

- ప్రజల మధ్యలోనే దొంగలు
- బ్యాంకు నుండి లక్ష రూపాయలు డ్రా చేసిన బాధితుడు
- బాధితున్ని వెంబడించి చాకచక్యంగా డబ్బుని దొంగలించిన దొంగలు

# వామ్మో పట్టపగలే కోరుట్లలో దొంగతనం..!




*కోరుట్ల నవంబర్ 16, ప్రజాజ్యోతి:*

పట్టపగలే ఇద్దరు దొంగలు ఎంతో చాకచక్యంగా స్కూటీకి డూప్లికేట్ కీ ఉపయోగించి డిక్కీని ఓపెన్ చేసి లక్ష రూపాయలు దొంగతనం చేసిన సంఘటన కోరుట్ల పట్టణంలో కలకలం రేపింది. స్థానికులు తెలిపిన వివరణ ప్రకారం..

మిగతా 2లో...

## వామ్మో పట్టపగలే కోరుట్లలో దొంగతనం..!



(మొదటి పేజీ తరువాయి...)

కోరుట్ల మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన వెంకటరమణ అనే వ్యక్తి కోరుట్ల ఎస్బిఐ బ్యాంకు నుండి లక్ష రూపాయలు డ్రా చేసుకొని వస్తున్న వ్యక్తిని గమనించిన ఇద్దరు దొంగలు పట్టణంలోని కార్గిల్ చౌరస్తా వద్ద స్కూటీలో నుంచి ఎంతో చాకచక్యంగా లక్ష రూపాయలను దొంగిలించారు. ప్రజలు తిరుగుతున్న సమయంలోనే ప్రజల మధ్యలో నుండే ఎవరికి అనుమానం రాకుండా పట్టపగలే ఇద్దరు వ్యక్తులు పల్సర్ బైక్ పైవచ్చి వెంకటరమణ కిరాణా షాప్ కు వెళ్లిన సమయాన్ని అదునుగా చేసుకొని ఎంతో చాకచక్యంగా డబ్బులు కాజేసిన విజువల్స్ స్థానికంగా ఉన్న సిసి ఫుటేజీలో రికార్డు అయ్యాయి. దొంగలు దొంగలించిన సిసి ఫుటేజీ నెట్టింట వైరల్ కావడంతో ఒక్కసారిగా స్థానిక ప్రజలు భయాందోళనకు గురయ్యారు. కండ్లు మూస్తే చాలు ఒంటిపైన ఉన్న చొక్కాను సైతం దొంగలించే విధంగా దొంగలు ఉన్నారని పాత సామెత ఈ సంఘటన కళ్ళకు కట్టినట్లుగా కనిపించింది. బ్యాంకులో నుండి డబ్బులు తీసుకుని వస్తున్న వ్యక్తిని కాపు కాస్తు ఎక్కడ సమయం దొరుకుతుందో అని వేచి చూసి ప్రజలున్న స్థలంలోనే ఎవరికి అనుమానం రాకుండా ఎంతో చాకచక్యంగా దొంగలిచ్చిన దృష్యాలని చూస్తుంటే ప్రజలు బ్యాంకుల నుండి డబ్బులు తీయాలో వద్దో, తీస్తే ఎవరు వెంబడిస్తారో, ఇక్కడ నుండి దొంగలు వస్తారో అనే భయం ప్రజల్లో మెదులుతుందని బహిరంగంగానే గుసగుసలాడారు. ఇలాంటి సంఘటనలో పునరావృతం కాకుండా పోలీసు వారు కట్టుతిట్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ దొంగతనానికి సంబంధించిన పూర్తి వివరాలు పోలీసు వారు వెల్లడించాల్సి ఉంది.

## పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగ్గా అమలు చేయాలి

*గోదావరిఖని, నవంబర్ 16 (ప్రజాజ్యోతి)*

రామగుండం కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగ్గా అమలు చేయాలని రామగుండం ఎంఎల్ఏ రాజ్ ఠాకూర్ ఆదేశాలు జారీ చేశారు.శనివారం రామగుండం కార్పొరేషన్ కార్యాలయలో జరిగిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష హాజరై నూతనంగా కొనుగోలు చేసిన పారిశుధ్య వాహనాల సామాగ్రిని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండం కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య విభాగం బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.రామగుండం నగరం శుద్ధిగా మార్చేందుకు అవసరమైన వాహనాలు ఏర్పాటు చేశామన్నారు.గతంలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురైన రామగుండానికి నగరానికి పూర్వ వైభవం తీసుకువచ్చే దిశగా చర్యలు చేపట్టామన్నారు.జిల్లా ఉన్నతాధికారుల సహకారంతో నగరంలో స్పష్టమైన మార్పు తీసుకువస్తామని, ఇందులో ప్రజల భాగస్వామ్యం కూడా చాలా అవసరమని ఎమ్మెల్యే తెలిపారు.ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం కావాలని,అధికారులతో సహకరించాలని నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలంటే పారిశుధ్య సిబ్బందితో పాటు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఇంటిని శుభ్రంగా ఉంచుకునే విధంగా నగరాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని,బయట చెత్త వేయకుండా సంబంధిత సిబ్బందికి మాత్రమే అప్పగించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రామగుండం కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగ్గా అమలు చేసేందుకు కోటి నాలుగు లక్షల రూపాయలు ఖర్చు చేసి 5 ట్రాలీలతో కూడిన ట్రాక్టర్లు, 8 ఇతర భారీ వాహనాలు, 70 త్రిబుల్ లిట్టర్ బిన్స్, 100 రెండు చక్రాల బారోలను కొనుగోలు చేసినట్లు చెప్పారు.కార్పొరేషన్ పరిధిలో నూతనంగా కొనుగోలు చేసిన చెత్త సేకరణ వాహనాలు,సామాగ్రి వినియోగిస్తూ నగరం పరిధిలో పారిశుధ్య నిర్వహణ పెంచాలని సూచించారు.నగరాన్ని పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దుకోవాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ డాక్టర్ అనిల్ కుమార్,కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు అధికారులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో దొంగల బీభత్సం





*మల్లాపూర్, నవంబర్ 16, ప్రజాజ్యోతి:*

మల్లాపూర్ మండల కేంద్రంలోని నగల షాపులలో దొంగతనం సంఘటన కలకలం రేపింది.స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన బెజ్జారపు గంగాధర్,తుమ్మనపల్లి శ్రీనివాస్ లా నగల షాపులలో తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు.సంఘటన స్థలాన్ని పోలీసు వారు పరిశీలించి క్లూస్ సేకరించారు. నగల షాపుల నుండి 34 తులాల వెండి మూడు జతల వెండి పట్ట గొలుసులు,



రెండు జతల వెండి మెట్టెలు, ముద్ద వెండి ఇతర వస్తువులను ఎత్తుకెళ్లారని బెజ్జారపు గంగాధర్ ఫిర్యాదు మేరకు మల్లాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ ఆవరణ ప్రాంతంలో కూత వేస్తే నలుమూలల నుండి ప్రజలు వచ్చే ప్రాంతంలో దొంగతనం జరగడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. మండల కేంద్రంలో సీసీ కెమెరాలు పనిచేయడం లేదని సీసీ కెమెరాలు పనిచేసే ఉంటే దొంగలను పట్టుకోవడానికి సులువుగా ఉండేదని ప్రజలు బహిరంగంగానే మాట్లాడారు. త్వరగా పోలీసు వారు దొంగలను పట్టుకుని దొంగల బెడదల నుండి ప్రజలను కాపాడాలని కోరారు.

# గ్రూప్-3 పరీక్ష నిర్వహణకు పకడ్బందీ చర్యలు

(మొదటి పేజీ తరువాయి...)

మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5-30 వరకు రెండు సెషన్లు, నవంబర్ 18న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12-30 వరకు గ్రూప్-3 పరీక్షలు జరుగుతాయని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో మొత్తం 26 వేలా 415 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారని, వీరి కోసం 56 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు.పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 8-30 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 1-30 నుంచి అనుమతించడం జరుగుతుందని, పరీక్షా కేంద్రాల గేటు ఉదయం 9-30 గంటలకు, మధ్యాహ్నం 2-30 గంటలకు మూసి వేస్తామని, దీని తర్వాత పరీక్షా కేంద్రంలోకి ఎవ్వరిని అనుమతించడం జరగదని,అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు.అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు తమ వెంట బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్నులు, ఫోటోతో కూడిన హాల్ టికెట్, ప్రభుత్వంచే జారీ చేసిన ఒరిజినల్ ఫోటో ఐడి కార్డ్ తీసుకుని రావాలని



తెలిపారు.

హాల్ టికెట్ లో ఫోటో సరిగ్గా లేకపోతే అభ్యర్థి 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, గెజిటెడ్ అధికారి లేదా చివర చదివిన విద్యా సంస్థ ప్రిన్సిపల్ సంతకంతో తీసుకు వచ్చి పరీక్షా హాల్లో ఇన్విజిలేటర్ కు అప్పగించాలని అన్నారు.

పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు క్యాలిక్యులేటర్, పేజర్స్, సెల్ఫోన్, టాబ్లెట్స్, పెన్ డ్రైవ్, బ్లూటూత్ డివైజెస్, వాచ్, మాథమేటికల్ టేబుల్, లాగ్ టేబుల్, హ్యాండ్ బ్యాగ్స్, జోలాస్, పౌచెస్, రైటింగ్ ప్యాడ్స్, నోట్స్, చార్ట్స్, లూజ్ షీట్స్, జువెలరీ (మంగళసూత్రం, గాజులు సంబంధ ఐటెంలు మినహాయించి), ఎలక్ట్రానిక్ గాడ్జెట్ మొదలగు సామాగ్రి తీసుకుని రావడానికి వీల్లేదని, చెప్పులు మాత్రమే వేసుకుని రావాలని, షూస్ వేసుకోవద్దని అన్నారు.బయోమెట్రిక్ ఇవ్వని అభ్యర్థుల ఓఎంఆర్ షీట్ వ్యాలీడ్ కాదని, బయోమెట్రిక్ విధానం ఉన్న నేపథ్యంలో అభ్యర్థులు మెహందీ, టాటూ వంటివి పెట్టుకోవద్దని అన్నారు.

ప్రతి పేపర్ సమయంలో అభ్యర్థి ఇన్విజిలేటర్ సమక్షంలో హాల్ టికెట్ పై సంతకం పెట్టాలని అన్నారు. ఓఎంఆర్ షీట్ ను సరిగా చెక్ చేసుకోవాలని, పరీక్ష పూర్తయ్యేవరకు అభ్యర్థులు పరీక్ష హాల్ విడిచి వెళ్ళుటకు వీలులేదని, నిబంధనలు పాటిస్తూ, సజావుగా పరీక్షల నిర్వహణకు సహకరించాలని కలెక్టర్ అన్నారు.

# గంజాయి విక్రయిస్తే ఎంతటి వారినైనా కఠిన చర్యలు తప్పవు

### గంజాయి అమ్ముతున్న ఇద్దరు యువకులు అరెస్ట్ చేసిన పోలీసులు

### సీఐ వరగంటి రవి

*వీణవంక నవంబర్ 16:(ప్రజాజ్యోతి)*




గంజాయి విక్రయిస్తే ఎంతటి వారినైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి అన్నారు.శనివారం వీణవంక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..గంజాయి కి యువత బానిస కావద్దని,బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. శుక్రవారం వీణవంక మండలంలో గంజాయివిక్రయిస్తున్నారనినమ్మదగ్గ సమాచారం మేరకు ఎస్ఐ తోట తిరుపతి వారి సిబ్బందితో కలిసి రెడ్డిపల్లి వద్దగంజాయితోబైక్‌పైవెళ్తున్నయువకులను పట్టుకున్న పోలీసులు తనిఖీ చేయగా నిషేధిత గంజాయి స్వాధీనం చేసుకున్నారు.వీరిని విచారించగా మండలంలోని ఘన్ముక్ల గ్రామానికి చెందిన బొంగోని పవన్ సాయి(23) ఏ 1గా నర్సింగాపూర్ గ్రామానికి చెందిన బుర్ర శ్రీనాథ్ (19) ఏ 2గా కేసు నమోదుచేయడంజరిగింది.ఈఇద్దరు ఈనెల 14వ తేదీన జమ్మికుంట రైల్వే మార్గం ద్వారా బల్లార్షా వెళ్లి అక్కడ గుర్తులేని వ్యక్తి దగ్గర నుండి సుమారుగా 1135గ్రాముల గంజాయిని 22 వేల రూపాయలకు కొనుగోలు చేసి తిరిగి జమ్మికుంటకు వచ్చి ఇంటికి వెళ్లే సమయంలో బుర్రశ్రీనాథ్‌కు నర్సింగాపూర్ గ్రామంలో మద్యం తాగుతుండగా కాలికి గాయం కావడంతో ఇద్దరు కలిసి ఘన్ముకులలోని పవన్ సాయి ఇంటికి వెళ్లి రాత్రి నా పడుకున్నారు. ఈనెల 15న తేదీన కోర్కల్ గ్రామంలో విక్రయించడానికి వెళుతున్న సమయంలో వీణవంక ఎస్సై తోట తిరుపతి సిబ్బందితో కలిసి రెడ్డిపల్లి గ్రామం వద్ద పట్టుకోవడంజరిగిందని పేర్కొన్నారు. వీరిద్దరూ మందుకు,గంజాయి కి బానిసై కాలేజీ మానేసి ఎక్కువ మొత్తంలో డబ్బు సంపాదించాలని ఉద్దేశంతో గంజాయిని విక్రయించి అమ్మడం జరుగుతుందని పేర్కొన్నారు.వారిదగ్గర నుండి గంజాయిని ఫోన్లను సీజ్ చేయడం జరిగిందని అన్నారు.ఫోన్లో సిడిఆర్ తో వీరికి ఇంకెవరైనా సంబంధం ఉందా అని తెలుసుకోవడం తో పాటు యువకులు అమాయకులు గంజాయికి బానిసైతే వారికి వారి తల్లిదండ్రుల కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.గత సంవత్సరం ఏప్రిల్ లో గంజాయి అమ్ముతు పవన్ సాయి, మిరియాల రంజిత్ రెడ్డి పట్టుపడ్డారు వీరిపై కేసు నమోదు చేయడం జరిగింది. తల్లిదండ్రులందరూ వారి పిల్లలు ఏం చేస్తున్నారని ఓ కంట కనిపెట్టాలని తల్లిదండ్రులు సూచించారు. గ్రామంలో యువత గంజాయి కి బానిసైనట్లు తెలిస్తే పోలీసులకు 100 డయల్ చేయాలని చేసిన వారి సమాచారం గోప్యంగా ఉంచుతామని పోలీసులు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం పోలీసులు గంజాయి పై ఉక్కు పాదం మోప డం జరుగుతుందని ఎంతటి వారినైనా ఉపేక్షించే లేదని అన్నారు. ఇద్దరు యువకులు కోర్టులో హాజరు పరిచయం జరుగుతుందని తెలిపారు. వీణవంక ఎస్సై తోట తిరుపతి సిబ్బంది ఉన్నారు.

# అల్ఫోర్స్ టైనీ టాట్స్ విద్యార్థి రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపిక

*కరీంనగర్ బ్యూరో, నవంబర్ 16, (ప్రజాజ్యోతి):*



చెస్ క్రీడకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉన్నదని, మేధస్సును పెంపొందించే క్రీడగా అభివర్ణించడం జరుగుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా॥ వి.నరేందర్ రెడ్డి, స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీటాట్స్ పాఠశాలకు చెందినటువంటి విద్యార్థి రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటుంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అథితిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక ఉల్లాసం కలుగుతుందని తద్వారా రోజు వారి కార్యక్రమాలను చాలా ఉత్సహంగా ఉత్తేజంగా నిర్వర్తించి విజయం సాధించగలుగుతామని ఆయన తెలిపారు.చెస్ క్రీడలో ఉన్న చిట్కాల ద్వారా సంచలనాత్మక ఫలితాలను నమోదు చేయడమే కాకుండా విద్యలో సునాయాసంగా అంశాలను నేర్చుకోగలుతారు అని చెప్పారు. పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులచే అత్యుత్తమ శిక్షణను ఇస్తూ వివిధ స్థాయిలలో నిర్వహింపబడే పోటీలకు ఎంపిక చేస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల రాష్ట్ర రాజధాని హైద్రాబాద్ లో నిర్వహించినటువంటి ఎస్.జి.ఎఫ్ రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థి కే. సుప్రీత్ (10వ తరగతి) అత్యుత్తమ ప్రదర్శన కనబరచడమే కాకుండా రాష్ట్రస్థాయిలో ఐదవ స్థానంలో నిలిచి పతకం కైవసం చేసుకోవడం చాలా హర్షించదగ్గ విషయమని, రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రదర్శనతో పాటు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం చాలా గొప్ప విషయం అని అభివర్ణిస్తూ జాతీయ స్థాయిలోనూ సంచలనాత్మక విజయాన్ని నమోదు చేసి తెలంగాణ రాష్ట్ర క్రీడకు వన్నె తేవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొని శుభాభినందనలు తెలిపారు.

## బస్టాండ్ ఆవరణంలో దుకాణాల తనిఖీ

### అనుమతి లేని వస్తువులు అమ్మితే కఠిన చర్యలు

### మేనేజర్ రవీంద్రనాథ్

*జమ్మికుంట, నవంబర్16,ప్రజాజ్యోతి :*

బస్టాండ్ ప్రాంగణంలో నిర్వహించే దుకాణాలలో అనుమతి లేని వస్తువులు అమ్మినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హుజురాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ తెలిపారు..శనివారం జమ్మికుంట పట్టణంలోని బస్టాండ్‌లోని దుకాణాలు తనిఖీ చేశారు..ఈ సందర్భంగా హుజురాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ జమ్మికుంట బస్టాండ్ ప్రాంగణంలోని దుకాణాలను అకస్మాత్తుగా తనిఖీ చేయగా అనుమతి లేని వస్తువులను అమ్ముతున్నట్లు గుర్తించామని, పర్మిషన్ లేని వస్తువులు తీసివేయాలని,అనుమతి లేని వస్తువులను అమ్మినందుకు ఒక్కో షాపుకి 500 రూపాయల చొప్పున 2షాపులకు జరిమానా విధించామని భవిష్యత్తులో మళ్లీ అనుమతి లేని వస్తువులు అమ్మినట్లయితే 2 వేల జరిమానా విధిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిపో హెడ్ కానిస్టేబుల్ రవీందర్ రెడ్డి, డిపో సూపరెంట్ పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత..

### పేద ప్రజలకు అండగా నిలుస్తున్న రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

*ముత్తారం నవంబర్ 16 ప్రజా జ్యోతి*



అనారోగ్య బాధితులకు మంత్రి శ్రీధర్ బాబు అండగా ఉంటూ, ముఖ్యమంత్రి భరోసా స్కీం ద్వారా రెండు లక్షల 50 వేల LOC మంజూరు చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, శనివారం రోజు తెలంగాణ పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మండలలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన సొల్లు సాత్విక్ కి రూ 2,50,000 మంజూరు చేసి ఇప్పించారు సాత్విక్ అనారోగ్య రిత్యా హాస్పిటల్లో చేరి వైద్య చికిత్సకు సంబంధించి ఆర్థిక సహాయం కొరకు మండల నాయకుల ద్వారా విషయాన్ని మంత్రి శ్రీధర్ బాబుకు తెలుపగా 2,50,000/- వేల రూపాయలు ఎల్ ఓ సి నిమ్స్ ఆసుపత్రి కి వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి స్కీం ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం 2 లక్షల 50వేల LOC మంజూరు చేయించరు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు వారికి హైదరాబాద్ లో అందచేశరు. ఎల్ ఓ సి మంజూరు చేపించి అండగా నిలిచి సహకరించిన మంత్రి శ్రీధర్ బాబు కి మండల నాయకులకు సాత్విక్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## కులగణనలో కురుమలు, యాదవులు వేరుగా నమోదు చేయాలి

### కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అయిలన్న కురుమ

*కరీంనగర్ టౌన్, నవంబర్ 16, ప్రజాజ్యోతి*



శనివారము రోజున కరీంనగర్ జిల్లా కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి కడారి అయిలన్న కురుమ ఒక ప్రకటణలో ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా జరుగుతున్న కులగణన (సమగ్ర కుటుంబ సర్వే ) లో కురుమ కులం, యాదవ కులం వేరుగా నమోదు చేయవలసిందిగా అధికారులకు విన్నవించు కుంటున్నామని అన్నారు. వీటిని ప్రత్యేకముగా చెప్పవలసి రావడానికి గల కారణము ఏమిటంటే గతంలో కొన్ని సందర్భాలలో కురుమలు,యాదవులు ఒకటే కులం అని ప్రచారంలో ఉన్నందున,వాస్తవంగా కురుమలు బి సి "బి"సీరియల్ నంబర్ 11, యాదవులు బి సి "డి" సీరియల్ నంబర్ 33, కానీ కొందరు కురుమలు యాదవ్ అని పేరు చివరన పెట్టుకున్నందున, కొన్ని ఏరియాలలో కురుమల ఇంటి పేరు గొల్ల అని ఉన్నందున, యాదవులు కూడా గొర్రెలను కాయడం వలన, ఇలాంటి తప్పులు జరగడానికి అవకాశం ఉన్నది. వాస్తవంగా కురుమలు, యాదవులు అన్నదమ్ముల వలే కలిసి మెలిసి ఉన్నప్పటికినీ కులపరంగా కురుములు వేరు, యాదవులు వేరు ఒకరికి ఒకరు పిల్లలను ఇచ్చుకునే సాంప్రదాయం లేదు, పెళ్లిళ్లు చేసుకుని ఆచారం కూడా లేదు.కానీ సమాజంలో చాలా మంది కురుమలు, యాదవులు ఒకటే అని అనుకుంటున్నారని తెలిపారు. కురుములు శివ భక్తులైతే, (అడ్డబొట్టు),యాదవులు విష్ణుభక్తులు (నిలువు బొట్టు) సాంప్రదాయ ప్రకారం యాదవుల కుల వృత్తి ఆవుల, గేదెల పెంపకం పాడి పాలు పెరుగు, కురుమలకు , యాదవులకు తేడా బీరప్ప స్వామి పేరును కురుమలు మాత్రమే పెట్టుకుంటారని అన్నారు. బీరప్ప స్వామి కళ్యాణోత్సవాలను కురుమలు మాత్రమే జరుపుకుంటారని, కురుమలు లేని గ్రామాలలో యాదవులు ఎక్కడ కూడా బీరప్ప స్వామి కళ్యాణోత్సవాలు జరుపుకోరన్నారు. ముఖ్యంగా గొర్రెల ఉన్నికట్ చేసి గొంగళ్లు తయారు చేసేవారని, కురుమలకు మాత్రమే. యాదవ్ లంటే యెదు వంశం, కురుమ కురి అంటే గొర్రె అని అర్థం, తెలంగాణ వ్యాప్తంగా జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేలో (కుల గణన)అధికార యంత్రాంగం ఇట్టి విషయాన్ని గుర్తించి కురుమలను కురుమలుగా, యాదవులను యాదవులుగా నమోదు చేయవల్సినదిగా, వేరువేరని గుర్తించవలసిందిగా విన్నవించు చున్నాము. గతంలో ఉల్ బోర్డ్, ఉన్ని పారిశ్రామిక సహకార సంఘాలు కురుమలకు మాత్రమే ఉండేవన్నారు.

## ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలిని నిరసన

### – మున్సిపల్ కమిషనర్ కు ఔట్సోర్సింగ్ వర్కర్స్, కార్మికులు వినతి

### – సమస్యలు పరిష్కరించకుంటే పోరాటాలు తప్పవు..

### – ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి ఎండి ఉస్మాన్

*మెట్ పల్లి నవంబర్ 16, ప్రజాజ్యోతి:*

మున్సిపల్ ఔట్సోర్సింగ్ వర్కర్స్, కార్మికులను పర్మినెంట్ చెయ్యాలని మెట్పల్లి మున్సిపల్ కార్యాలయం ముందర నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి ఎండి ఉస్మాన్ పాల్గొని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులందరికీ పర్మనెంట్ చేయాలి పర్మినెంట్ చేసేంతవరకు కనీస వేతనాలు రూ.26వేలు అందజేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 05వ తేదీ లోపు ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలి,కార్మికుల పై పని భారాన్ని తగ్గించి, బస్తీలు రోజురోజుకూ పెరుగుతున్నాయి కావున కాలనీలకు అనుగుణంగా కార్మికులను కూడా పెంచాలని పేర్కొన్నారు. కార్మికులకు 60 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికునికి ఐదు లక్షల రిటర్మెంట్ బెనిఫిట్స్ తో పాటు ఇంట్లో ఒక్కరికి ఉద్యోగ అవకాశం కల్పించాలి కోరారు.జగిత్యాల జిల్లాలో ఈఎస్ఐ హాస్పిటల్‌ను ఏర్పాటు చేయాలిని, పై సమస్యలను పరిష్కరించకుంటే డిసెంబర్ నెలలో పోరాటాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. కార్మిక సంఘం అధ్యక్షులు కార్యదర్శులు కోశాధికారి బర్ల లక్ష్మణ్,ఎల్.శ్రీకాంత్,యు.శ్రీను, కే.రమేష్,మధురమ్మ, వైనర సయ్య, టి సుమన్, సాయిలు, వాజిద్ తదితర కార్మికులు పాల్గొన్నారు.



## ఘనంగా చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు



**చొప్పదండి, నవంబర్ 16 (ప్రజా జ్యోతి ):** చొప్పదండి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తదనంతరం స్వీట్ల పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు,డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పురం రాజేశం, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్,కౌన్సిలర్ కొట్టే అశోక్, వొల్లాల కృష్ణహరి, విద్యాసాగర్ రావు, కడారి శంకర్, మావురం రాములు, మునిగాల రాజేందర్, మార్కెట్ డైరెక్టర్ లు, మహిళ నాయకులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి సహకరించిన కల్వకుంట్ల సుజిత్ రావు



**మెట్ పల్లి,ప్రజా జ్యోతి,నవంబర్ 16:** వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పడిన నాటి నుండి మొట్టమొదటిసారిగా మున్నూరు కాపు వర్గానికి చెందిన కూన గోవర్ధన్ కు మార్కెట్ కమిటీ చైర్మన్ ఇవ్వడంతో మున్నూరు కాపు యువజన సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి, ఈ సందర్భంగా ఈ కమిటీకి సహకరించిన టిపిసిసి డెలికేట్ సభ్యులు కల్వకుంట్ల సుజిత్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు తీసుకున్న కూన గోవర్ధన్ ని నియోజకవర్గ మున్నూరు కాపు యువజన సంఘాల తరపున ఘనంగా సన్మానించడం జరిగింది. మున్నూరు కాపు యువజన సంఘాల పట్టణ అధ్యక్షులు ఓజ్జల శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ గోల్కొండ, పవన్, మార్గం నరేష్, తోట లక్ష్మారెడ్డి, భాస్కర్, సుతారి రవి, సుతారి భూమారెడ్డి, జెట్టి నరేంద్ర జెట్టి రూపేష్, నోముల రమేష్ రెడ్డి ఆకుల శ్రీనివాస్, పోశెట్టి ముత్యాల మధు, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాన్ని రైతులు తమదిగా భావించాలి




**చొప్పదండి, నవంబర్ 16 (ప్రజా జ్యోతి ):** రైతులు సహకార సంఘాన్ని తమదిగా భావించి సంఘం అందించే అన్ని రకాల సేవలు పొందాలని జిల్లా సహకార అధికారి రామానుజ చార్యులు అన్నారు. సహకార వారోత్సవాల సందర్భంగా చొప్పదండి సింగిల్ విండోలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంఘ సభ్యులు డిపాజిట్లు ఇతర బ్యాంకులలో కాకుండా సహకార సంఘంలోనే పొదుపు చేసుకోవాలని సూచించారు. ఇతర బ్యాంకుల కంటే సహకార సంఘం లో వడ్డీ ఎక్కువగా లభిస్తుందని తెలిపారు. రైతులు కేవలం వరి పంటనే కాకుండా పప్పు దినుసులు, ఇతర పంటల వైపు మొగ్గు చూపాలని ఆధునిక పద్ధతుల ద్వారా సాగు చేసి అధిక మొత్తంలో లాభాలు పొందాలని సూచించారు. కేవలం వ్యవసాయమే కాకుండా అనుబంధాలైన పాడి, కోళ్ల పెంపకం, కూరగాయల సాగు తదితర అనుబంద పంటలకు మారాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విండో చైర్మన్ మల్లారెడ్డి, కార్యదర్శి కళ్లెం తిరుపతిరెడ్డి, డైరెక్టర్ లు గుర్రం ఆనందరెడ్డి, నాంపల్లి మల్లయ్య, లంబు రాజిరెడ్డి, సత్తు నర్సయ్య, మల్లారెడ్డి, దుర్గం పద్మ, బండారి కొమురయ్య, కళ్లెం లక్ష్మారెడ్డి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ప్రైవేటు విద్య సంస్థల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### ఉద్యోగ రూపకల్పనలో పెద్దన్న పాత్ర పోషిస్తా

### ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి

### సిద్ది పేట దుబ్బాక నియోజకవర్గాల్లో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం





**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 16, (ప్రజాజ్యోతి )** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో పలు ప్రైవేటు పాఠశాల,కళాశాలలను సందర్శించి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నిరుద్యోగ యువతకు అండగా ఉంటూ ఉద్యోగ రూపకల్పనలో భాగస్వామ్యం అవుతూ ఒక పెద్దన్న పాత్ర పోషిస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్ ను అమలు చేసే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు . కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు అల్ఫోర్స్ ఆధ్వర్యంలో వి.ఎన్.ఆర్ ఈ క్లాసెస్ ద్వారా ఆన్ లైన్ లో వీడియో క్లాసెస్ , టెస్ట్ పేపర్లు,స్టడీ మెటీరియల్ ను అందచేయడం జరుగుతుందని.. ఈ యాప్ ను డౌన్ లోడ్ కోసం "క్యూ ఆర్ కోడ్" ను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి నిరుద్యోగ యువత ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు రానున్న రోజుల్లో ధాలయాల్లో,బీసీ స్టడీ సర్కిల్ లో తనవంతుగా మరిన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తానని తెలిపారు. ఎమ్మెల్సీగా గెలిచినా తరువాత నిరుద్యోగ యువత కోసం ప్రతి జిల్లా కేంద్రంలో వివిఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తానని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రంథాలయాలల్లో ప్రభుత్వం తరుపున ఉచితంగా మధ్యాహ్నం భోజనం తో పాటు,మహిళలకు, పురుషులకు వేర్వేరు రీడింగ్ రూమ్ లు ఏర్పాటు చేసే విధంగా తన మేనిఫెస్టో లో పెట్టు కున్నట్లు వెల్లడించారు. ఓటు నమోదు చేసుకొని వారి కోసం నవంబర్ 23 నుండి డిసెంబర్ 9 వరకు ఎన్నికల కమిషన్ మరో అవకాశం కల్పించిందని ప్రతి ఒక్కరూ తమ ఓటు నమోదు చేసుకొని రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. తెలంగాణ విద్యారంగంలో అల్ఫోర్స్ సంస్థలను స్థాపించి క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను అందిస్తూ లక్షలాది మంది విద్యార్థులను డాక్టర్లుగా, ఇంజనీర్లుగా భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది తనకంటూ ఒక బ్రాండ్ ఇమేజ్ ను దక్కించుకున్నామని స్పష్టం చేసారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు విద్యారంగ సమస్యలపై అవగాహన ఉన్న తనను మొదటి ప్రాధాన్యత ఓటుతో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలోని ప్రైవేటు డిగ్రీ, పీజీ కాలేజీల యాజమాన్యాలకు ఫీజు రియంబర్స్ మెంట్ చేతికి అందకపోవడంతో ఆర్థిక ఇబ్బందుల్లో కూరకపోయారని వారి సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటానని నరేందర్ రెడ్డి ప్రకటించారు. డిగ్రీ,పీజీ కాలేజీల నిర్వాహకుల పరిస్థితిని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఫీజు రియంబర్స్ మెంటు బకాయిలు వీలైనంత త్వరగా మంజూరు చేసేందుకు తనవంతు బాధ్యతగా తీసుకుంటానన్నారు. బకాయిల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగుల సమస్యలను లేవనెత్తి పట్టభద్రుల గొంతుకనవుతానని వెల్లడించారు. నిరుద్యోగుల అండగా ఉంటానని పెద్దల సభలో చట్టాల రూపకల్పనలో ముందుంటానని నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రథమ కర్తవ్యం కృషి చేస్తానని అన్నారు. నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు. తెలంగాణా లో ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిం చేలా చొర వ చూపుతామని, వివిధ రంగాల్లో పనిచేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీల సమస్యలను సిఎం రేవంత్రెడ్డి దృష్టికి తీసు కెళ్లినట్లు ఆయన తెలిపారు. ఇటీవలి కాలంలో నియామకనా మైన ఉద్యోగులు కోరుకుంటున్న OPS పథకానికి కార్యాచరణ రూపొందించేలా కృషి చేస్తానని తెలిపారు. విద్యారంగ సమస్యల పరిష్కారంతో పాటు నిరుద్యోగుల సమస్యల పరిష్కారం చేయాలనే ధృడసంకల్పంతో ఎ మ్మె ల్సీగా పోటీ చేస్తున్నట్లు, వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి అవకాశం కల్పించాలని ఆయన కోరారు.

# మతోన్మాద వ్యతిరేక సదస్సును జయప్రదం చేయండి

### వామపక్ష పార్టీల నేతలు

**గోదావరిఖని, నవంబర్ 16(ప్రజాజ్యోతి )** గోదావరిఖని లో ఈ నెల 21న జరిగే మతోన్మాద వ్యతిరేక సదస్సును జయప్రదం చేయాలని పలువురు వామపక్ష పార్టీల పిలుపునిచ్చారు. శనివారంగోదావరిఖని ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో వామ పక్ష పార్టీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం,సీపీఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య,సీపీఐ(ఎం ఎల్ )న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కే.రాజన్న,సీపీఐ (ఎం ఎల్ ) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్,సీపీఐ (ఎం ఎల్ )న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గుండేటి మల్లేశం మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేస్తుందని ఆరోపించారు. భారత రాజ్యాంగాన్ని ఖూనిచేస్తూ, ప్రజల మధ్య భావోద్వేగాలను రెచ్చగొడుతుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. మతం వ్యక్తిగతమని, మతం పేరుతో రాజకీయాలు చేయడం సరికాదన్నారు. కులం, మతం, ప్రాంతం పేరుతో పాలక వర్గ పార్టీలు ప్రజల ఆలోచనలు వక్రమార్గం పట్టిస్తున్నాయని తెలిపారు. తెలంగాణ లోని పార్టీలు బిజెపి ప్రభుత్వ విధానాల పట్ల ప్రజలను చైతన్యం చేయడానికి మతసామరాస్యాన్ని కాపాడటమే లక్ష్యంగా ముందుకు సాగాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యలు, పౌర హక్కులు, లౌకిక ప్రజాస్వామ్యం, సామరస్యం, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం, నిరంకుశ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా మతోన్మాదం, కులోన్మాదం, రాజకీయాలకు తెలంగాణలో స్థానం లేదని చాటి చెప్పాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వామపక్షాల పార్టీల పిలుపులో భాగంగా గోదావరిఖనిలో జిల్లా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జరిగే మతోన్మాద వ్యతిరేక ప్రదర్శన జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు గౌతం గోవర్ధన్, చంద్రశేఖర్, వేల్పుల కుమారస్వామి, మహేశ్వరి, ఐ.కృష, తోకల రమేష్, గుమ్మడి వెంకన్న, ఎం దుర్గయ్య, ఎడ్ల రవికుమార్, వైకుంఠం పాల్గొన్నారు.




## నేడు జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 16, (ప్రజాజ్యోతి )** నేడు 11 గంటలకు కరీంనగర్ జిల్లా ఆర్య వైశ్య మహాసభ కార్యవర్గం, జిల్లా ఆర్య వైశ్య యువజన సంఘము, జిల్లా ఆర్య వైశ్య మహిళా సంఘము, వాసవి సేవాదళ్ కార్యవర్గం, వివిధ కమిటీ ల చేర్మెన్ ల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు, కార్యవర్గం అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కన్న కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి వేంకటేశం, జిల్లా కోశాధికారి పడకంటి శ్రీనివాస్, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు జిడిగే సాయికృష్ణ, మాట్లాడుతూ. నేడు ఆదివారం 11 గంటలకు కరీంనగర్ శ్రీమాత మాణిక్యశ్వేరి దేవాలయ ఆవరణలో జరుగు ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరావది లక్ష్మీనారాయణ పాల్గొననున్నారని, ఆర్యవైశ్య బంధువులు సోదరులు, సోదరీమణులు హాజరుకావాలని కోరారు. కార్తీకమాసం సందర్భంగా శివుణ్ణి దర్శనం చేసూకోని శివుని కృపకు పాత్రులు కాగలరని, నేడు శ్రీమాతా మనికేశ్వరి ఆలయ ప్రాంగణంలో గల ఉసురిచెట్టు క్రింద కార్తీక వనభోజనం కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, తప్పకుండా ఆర్యవైశ్య బాంధవులు, మిత్రులు, సోదర, సోదరీమణులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ప్రమాదకర బావి..పూడ్చివేయాలని ఎమ్మెల్యే ఆదేశం

### –చర్యలు చేపట్టిన అధికారులు
### –ఎమ్మెల్యే చెప్పాడంటే..చేస్తాడంతే అంటున్న స్థానికులు






**కొడిమ్యాల,నవంబర్ 16,(ప్రజాజ్యోతి):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్ళే రహదారిపై ప్రమాదకరంగా తయారైన వ్యవసాయ బావిని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పూడ్చివేయాలని అధికారులను ఆదేశించడంతో వారు హుటాహుటిన చర్యలు చేపట్టి బావిని పూడ్చివేసే కార్యక్రమాన్ని చేపట్టారు.పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామ శివారులో కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయానికి వెళ్లే రహదారిని ఆనుకొని వ్యవసాయ బావి గత వర్షాలకు కోతకు గురై ప్రమాదకరంగా మారడంతో స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శనివారం రోజున స్వయంగా బావిని పరిశీలించి వెంటనే పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.దీంతో అధికారులు బావిని పూడ్చే పనిని ప్రారంభించారు.ఇదంతా గమనించిన స్థానికులు ఎమ్మెల్యే సత్యం చెప్పాడంటే..చేస్తాడంతే అంటున్నారు.ఆయనవెంట మల్యాల సిఐ నీలం రవి,ఏఎంసి వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి,నాయకులు నారాయణ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,శంకర్,గోల్కొండ రాజు, అజయ్ తదితరులు ఉన్నారు.

# అర్హులైన ప్రతి గీత కార్మికుడికి మోపెడ్ లు ప్రభుత్వం పంపిణీ చేయాలి

### ★ తాడిచెట్టు పై నుండి పడి మృతి చెందిన కుటుంబాలకు 10లక్షలు ఇవ్వాలి..
### ★ కాటమయ్య రక్షణ కవచం కిట్లను జాగ్రత్తగా వాడాలి..
### ★ విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షుడు పడాల శ్రీనివాస్ గౌడ్



**చిగురుమామిడి నవంబర్ 16:(ప్రజాజ్యోతి)** అర్హులైన ప్రతి గీత కార్మికుడికి మోపెడ్ లను రాష్ట్ర ప్రభుత్వం అందజేయాలని సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు పడాల శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.శనివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో పడాల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్క కల్లుగీత కార్మికుడికి కాటమయ్య రక్షణ కవచం కిట్లు అందజేయాలని కోరారు.అన్ని గ్రామాల్లోని కల్లుగీత కార్మికులను గుర్తించి కాటమయ్య రక్షణ కవచం కిట్ల పంపిణీలో జాప్యం చేయకుండా యుద్ధ ప్రాతిపదికన అందజేయాలని వారు కోరారు. అన్ని గ్రామా ల్లో కాటమయ్య రక్షణ కవచం వాడే పద్ధతి పై శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.తాడిచెట్టు పై నుండి పడి ప్రమాదవశాత్తు మృతి చెందిన కల్లుగీత కార్మికులకు 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో చాలామంది భాదిత కుటుంబాలకు ఎక్స్గ్రేషియా అందలేదని వెంటనే పాత బకాయిలను విడుదల చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలను సర్వే చేసి అందులో తాటి ఈత వనాలను ఏర్పాటు చేయాలని, అందు కు బోర్లు వేసేందుకు నిధులు మంజూ రు చేయాలని మంత్రిని శ్రీనివాస్ కోరారు. కాటమయ్య రక్షణ కవచాల కిట్లను తీసుకున్న కల్లుగీత కార్మికులు అంద రూ వినియోగించాలని ఎవరు నిర్లక్ష్యం గా వదిలివేయవద్దని శ్రీనివాస్ చెప్పారు.

# ప్రశ్నించే గొంతుకనవుత శాసనమండలికి పంపండి

### ఒక్కసారి ఆశీర్వదించండి ఆరు సంవత్సరాలు మీలో ఒకడిగా ఉంటా
### సేవే మార్గంగా మీ ముందుకు వస్తున్నా ఆశీర్వదిచండి
### పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



**కరీంనగర్ బ్యూరో,నవంబర్ 16, (ప్రజాజ్యోతి)** పట్టభద్రుల ఓటర్ అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొని వారికీ ఓటు ప్రాముఖ్యతను తెలిపి మద్దతు కోరి వారి సమస్యలను ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ నన్ను ఎమ్మెల్సీగా గెలిపిస్తే 317 జివో పై పోరాటం, కేంద్రీయ మోడల్ స్కూల్ పాఠశాల, మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాల జీతాలను సొసైటి ద్వారా కాకుండా ట్రెజరీ ద్వారా కృషి చేయాలనీ కోరారు .కొత్తగా ఉద్యోగంలో జాయినింగ్ వాళ్ళ పదవీకాలం సంవత్సరం కాకుండా ఐదు సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్ చేసే విధంగా చేయాలని కోరారు.జీతాలు ట్రెజరీ నుండి వచ్చేలా చూడాలని కోరారు. బీ.సీ వెల్ఫేర్ , మోడల్ స్కూల్ ఉద్యోగులను సొసైటీ ఉద్యోగుల కాకుండా గవర్నమెంట్ ఉద్యోగుల చూడాలని కోరారు.హెల్త్ కార్డ్స్, ఇన్సూరెన్స్ లో మాకు కూడా వర్తింప చేయాలని కోరారు. ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులకు నేను ఎమ్మెల్సీ ఎన్నికైన వెంటనే ప్రభుత్వంతో కొట్లాడి హెల్త్ కార్డు,బీమా సదుపాయం కల్పిస్తానని వారికి హామీ ఇచ్చారు,ఎందుకంటే ఈరోజు లేబర్ కు బీమా కలదు,రైతుకు భీమా కలదు,మనం ప్రభుత్వంలో ఒక భాగం కాబట్టి కచ్చితంగా మనకు భీమా అవసరం, కాబట్టి మీకు బీమా వచ్చేదాకా కొట్లాడుతా అవసరమైతే ధర్నాకు వెనకాడను మీరందరు నాకు మద్దతు తెలపాలని కోరారు. వారందరూ మా సమస్యల మీద కొట్లాడుతాను అని మాకు హామీ ఇచ్చారు. కాబట్టి తప్పకుండా మద్దతు తెలుపుతామని ఎమ్మెల్సీ అభ్యర్థికి యాదగిరి శేఖర్ రావుకు సంపూర్ణ మద్దతు తెలిపారు.తర్వాత ప్రభుత్వ కేజీబీ స్కూల్లో గేస్ట్ ఫ్యాకల్టీ ఇచ్చినట్టుగా 12 నెలల శాలరీలు ఇవ్వాలని వారి యొక్క సమస్యలను పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా గెస్ట్ టీచర్లకు నేను ఎమ్మెల్సీగా ఎన్నికైన వెంటనే అవసరమైతే ట్యాంక్ బండ్ దగ్గర ధర్నాకు దిగుతా నాకు ధర్నాలు కొత్త కాదు నాకు తెలంగాణ ఉద్యమం నుంచి అలవాటే అని తెలిపారు, వారు ఇచ్చిన హామీకి గెస్ట్ ఉపాధ్యాయులు అందరూ ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వెల్గటూర్, ఎండపెల్లి, మండలం లోని అక్షర పాఠశాల, తెలంగాణ మోడల్ పాఠశాల, విజ్ఞాన్ కిడ్స్ పాఠశాల, మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,శ్రీ చైతన్య మోడల్ స్కూల్,సాయి మణికంఠ మోడరన్ పాఠశాల,ప్రయివేట్ పాఠశాల యజమానులు ఉపాధ్యాయులు ఆశిరెడ్డి,అనంత రెడ్డి హరిత,నందయ్యకృష్ణప్రసాద్,దొరిశెట్టి మల్లేశం,బిడారి సతీష్,ప్రభుత్వ ఉపాధ్యాయులు,ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డిఎస్పిని సన్మానించిన ఎంఐఎం నాయకులు



**కోరుట్ల నవంబర్ 16 ప్రజాజ్యోతి** జగిత్యాల జిల్లా మెట్ పల్లి డిఎస్పిగా బాధ్యతలు స్వీకరించిన అడ్డూరి రాములును రోజున కోరుట్ల, మెట్పల్లి ఎంఐఎం నాయకులు ఘనంగా సన్మానించారు. కోరుట్ల, మెట్పల్లి ఎంఐఎం అధ్యక్షులు ఎంఎ రఫీ, అకీల్ తదితర ఎంఐఎం నాయకులు డిఎస్పి రాములును శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎంఐఎం నాయకులు అబ్దుల్ వాజీద్, అబ్దుల్ రహీం, సురేష్, ఫయాజ్, సల్మాన్, సమీర్, అర్షద్, మెట్ పల్లి ఎంఐఎం నాయకులు నాయకులు అక్రమ్, అబ్దుల్ గని తదితరులు పాల్గొన్నారు.

# కృషి విజ్ఞాన కేంద్రంలో వరి రకాల పై క్షేత్ర దినోత్సవం



**జమ్మికుంట, నవంబర్16,ప్రజాజ్యోతి:** జమ్మికుంట పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో రైతులకు కేవీకే క్షేత్రంలో సాగు చేస్తున్న అంతర్జాతీయ వరి పరిశోధన సంస్థకు సంబంధించిన 20 రకాల వరి వంగడాల పనితీరుపై శనివారం క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు.. రైతులకు క్షేత్రంలో సాగు చేస్తున్న 20 రకాల వరి విత్తనాల పంటకాలం, లక్షణాల గురించి వివరించారు..తదుపరి పొలంలోకి దిగి వివిధ రకాల లక్షణాలు మొక్క ఎత్తు, పిలకల సంఖ్య, చీడపీడలను తట్టుకునే శక్తి, ఒక గొలుసులో గల గింజల సంఖ్య వంటి లక్షణాలను ప్రయోగ పూర్వకంగా రికార్డ్ చేసారు..ఈ సమావేశంలో సేద్య విభాగ శాస్త్రవేత్త జె. విజయ్,విస్తరణ విభాగ శాస్త్రవేత్ర డాక్టర్ ఎల్.మహేష్, అంతర్జాతీయ వరి పరిశోధన సంస్థ ఫీల్డ్ కో ఆర్డినేటర్ పి. రాజేష్, రైతులు, అగ్రికల్చర్ అండ్ అగ్రి డిప్లొమా విద్యార్థినులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయ అభివృద్ధికి విరాళం



**చొప్పదండి,నవంబర్ 16 (ప్రజాజ్యోతి):** చొప్పదండి మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయ అభివృద్ధికి రామడుగు మండలం వెంకట్రావు పల్లికి చెందిన భక్తులు విరాళం అందించారు. భక్తులు బద్దం మల్లవ్వ– లచ్చిరెడ్డి, బద్దం స్వప్న– మహిపాల్ రెడ్డి రు. 10,116 విరాళాన్ని ఆలయ కమిటీకి అందజేశారు. అయ్యప్ప స్వామి దేవాలయం అభివృద్ధికి విరాళం ఇవ్వడం తమ పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేష్, ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, కోశాధికారి దండే సత్యానందం, ఉపాధ్యక్షులు ఎన్నం మునిందర్, పోరండ్ల భాస్కర్, ఎలిగేటి రాములు, దుంపేటి కొండయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యువత సామాజిక సేవ అలవర్చుకోవాలి

### –ఎస్సై సందీప్




**కొడిమ్యాల,నవంబర్ 16,(ప్రజాజ్యోతి):** యువత సామాజిక సేవ అలవర్చుకోవాలని కొడిమ్యాల ఎస్ఐ సందీప్ అన్నారు.శనివారం మండలంలోని దొంగల మర్రి చెక్ పోస్ట్ నుండి వేములవాడ వెళ్లే రోడ్డుపై గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారడంతో వాటిని కాంక్రీట్ తో నింపి రోడ్డును రిపేర్ చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారుల వెంట చెట్లు విరిగిపడినప్పుడు గుంతలు ఏర్పడిన సందర్భాలలో వాటిని గమనించి సమస్య పరిష్కారం అయ్యే విధంగా యువత చొరవ తీసుకోవాలని దీనివలన రహదారి వెంట ప్రయాణించే ప్రయాణికులను ప్రమాదాల నుండి కాపాడిన వారవుతారని ఆయన సూచించారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అడిషనల్ కలెక్టర్ ను కలిసిన సింగరేణి జిఎం



*గోదావరిఖని, నవంబర్ 16(ప్రజాజ్యోతి )*

సింగరేణి ఆర్జి 1 జీఎం లలిత్ కుమార్ పెద్దపల్లి జిల్లా అడిషినల్ పాలనాధికారి (రెవిన్యూ)దాసరి వేణు ను కలిశారు.పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయం లో జిఎం లలిత్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి ఆయనకు పుష్ప గుచ్చం అందజేసి,శాలువాతో సత్కరించారు.అలాగే స్పెషల్ డిప్యూటి కలెక్టర్ డి.శ్రీరాములు ల్యాండ్ అక్వేషన్ యూనిట్ సింగరేణి గోదావరిఖని కి సంబంధించిన వీరిని కలిశారు.ఈ సందర్భంగా అర్.జీ.1 ఏరియా కు సంబందించి జిడికే కోల్ మైన్ భూ సేకరణ అనుమతులు,మైనింగ్ లీజ్ భూముల పై చర్చిచారు. అందుకు వారు సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో ఎస్టేట్ మేనేజర్ కుమార స్వామీ సాంబశివరావు పాల్గొన్నారు.

## రామోజీరావు జయంతి వేడుకలు

### చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే విజయ రమణారావు



*సుల్తానాబాద్ నవంబర్ 16(ప్రజా జ్యోతి )*

రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు, అక్షర యోధుడు చెరుకూరి రామోజీ రావు జయంతిని పురస్కరించుకొని ఎలిగేడు మండలం శివపల్లి ఎమ్మెల్యే నివాసంలో శనివారం స్థానిక నాయకులతో కలిసి రామోజీరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్‌రావు, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ గాజుల లక్ష్మి –రాజమల్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నాయక దామోదర్ రావు, బిరుదు కృష్ణ,మండల అధ్యక్షులు చిలుక సతీష్, సింగిల్ విండో చైర్మన్ సిరిగిరి శ్రీనివాస్, సాయిరి మహేందర్,పట్టణ అధ్యక్షులు అబ్బాయి గౌడ్, జానీ, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కాంగ్రెస్ నాయకులు కృష్ణారావు

*కోరుట్ల నవంబర్ 16 ప్రజాజ్యోతి*

కోరుట్ల మండలంలోని అయిలాపూర్, ధర్మారం గ్రామాల్లోని ప్రభుత్వ సన్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శనివారం సందర్శించి, రైతులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సన్న వడ్లకు ప్రభుత్వం మద్దతు ధర తో పాటు 500 రూపాయలు బోనస్ చెల్లించి కొనుగోలు చేయడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని జువ్వాడి కృష్ణారావు అన్నారు. కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాపురెడ్డి, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, మాజీ జడ్పిటిసి సభ్యురాలు శ్రీమతి సరోజన, మాజీ కేడీసీసీ డైరెక్టర్ నగునూరి గంగాధర్ గౌడ్, మాజీ ఎంపిటిసి సభ్యులు సుభాష్ రెడ్డి, రంజిత్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# డివిజన్ స్థాయిలో సీపీ నేర సమీక్ష సమావేశం


*కరీంనగర్ క్రైం, నవంబర్ 16,ప్రజాజ్యోతి*






కరీంనగర్ రూరల్ డివిజన్ కి చెందిన పోలీసు అధికారులతో కరీంనగర్ కమీషనరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో శనివారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేసేలా చూసుకోవాలన్నారు.వాహన తనిఖీల్లో పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ ని ఉపయోగించాలన్నారు. దీని వలన పాత నేరస్థులు పట్టుబడుటకు వీలుంటుందన్నారు. అన్నివర్గాల కు చెందిన ప్రార్ధనా మందిరాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా అవి పని చేసేలా చూసుకోవాలన్నారు.చోరీలకు పాల్పడ్డ దొంగలను పట్టుకోవాలన్నారు. భౌతిక నేరాలు ఎక్కువగా నమోదయ్యే ప్రాంతాల్లో దృష్టి కేంద్రీకరించి వాటిని అరికట్టేందుకు కృషి చేయాలన్నారు.మోసపూరిత నేరాలకు పాల్పడిన మోదైన కేసుల్లో గల నిందితుల పై కోర్టుల్లో వెంట వెంటనే ఛార్జ్ షీట్లు దాఖలు యాలన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకై తీసుకునే జాగ్రత్త చర్యల్లో భాగంగా ఆక్సిడెంట్ జోన్,బ్లాక్ స్పాట్ లను గుర్తించి రోడ్డు ప్రమాదాల నివారణకు తగు చర్యలు చేపట్టాలన్నారు.ఇప్పటికే రూరల్ డివిజన్‌నందు గుర్తించిన ఆక్సిడెంట్ జోన్, బ్లాక్ స్పాట్ ల వివరాలు తెలుసుకున్నారు.ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాల్లో సిబ్బందిని కేటాయించాలన్నారు.డివిజన్ స్థాయిలో నమోదైన ఎస్.సి. ,ఎస్.టి. కేసులు, పోక్సో కేసులపై సమీక్షించారు.అక్రమ ఇసుక రవాణా , పి.డి.ఎస్. బియ్యం రవాణా , పేకాట వంటి వాటిని నివారించుటకు ఉక్కుపాదం మోపాలన్నారు. సమాజంలో పదే పదే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారితో పాటు , ప్రజలను మోసం చేసే వారి పై ఖచ్చితంగా షీట్లను తెరవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ లు శ్రీనివాస్, విజయ్ కుమార్, వెంకటరమణ, డివిజన్ కి చెందిన ఎస్.హెచ్.ఓ. అధికారులైన ఇన్స్పెక్టర్లతో పాటు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# అర్ధరాత్రి పోలీసుల విస్తృత తనిఖీలు






*కరీంనగర్ క్రైం, నవంబర్ 16,ప్రజాజ్యోతి*

శాంతి భద్రతల పరి రక్షణ చర్యల లో భాగంగా వన్ టౌన్ సీఐ బిళ్ళ కొటేశ్వర్ ఆధ్వర్యంలో శుక్రవారం అర్ధరాత్రి నగరంలో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు, కరీంనగర్ పట్టణంలోని బస్టాండ్ ఏరియా,ఇతర ప్రాంతాల్లో రోడ్ల పై నివసించే సుమారు 20 మంది అనామకులను గుర్తించి వారిని రాత్రి బస సెంటర్ కి తరలించారు,పలుచోట్ల వాహనదారులను ఆపి డ్రైవింగ్ లైసెన్స్,వాహనానికి సంబంధించిన పత్రాలను పరిశీలించారు.నిబంధనలు పాటించని వారికి జరిమానా విధించారు.అలాగే రాత్రి పుట బస్టాండ్ ఏరియా, గీతభవన్ , ఎన్టీఆర్ చౌరస్తా,తీగలవంతేన,కామన్ ఏరియా,శనివారం మార్కెట్ ఏరియాలో జులాయిగా తిరిగే వారిని పట్టుకొని 23 బైక్స్,2 ఆటోలు,ఒక కార్ సీజ్ సీజ్ చేసినట్లు సిఐ తెలిపారు,ఈ కార్యక్రమం లో 1టౌన్ ఎస్ఐ లు రాజన్న,భాస్కర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ పత్రికా దినోత్సవ సందర్భంగా పాత్రికేయులకు సన్మానం

### – కోరుట్ల సోషల్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు అమెర్ ఖాన్



*కోరుట్ల నవంబర్ 16 ప్రజాజ్యోతి*

జాతీయ పత్రికా దినోత్సవ సందర్భంగా కోరుట్ల సోషల్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు అమెర్ ఖాన్ ఆధ్వర్యంలో శనివారం మైనార్టీ ప్రెస్ క్లబ్ భవనంలో పాత్రికేయులను ఘనంగా సత్కరించారు. కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు సలీం ఫారుఖీ,సాజిద్ అలీ, మిట్టపల్లి రమణ ,గుండేటి రాజు, మహమ్మద్ సుజాయిత్ అలీ, ముక్రంబేగ్ ,లను శాలువాతో సత్కరించి పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల సోషల్ సర్వీస్ సొసైటీ సభ్యులు షాఖాన్, షాను, జునేత్, హైమత్, షాకీర్, సోఫియాన్, అన్సార్, అమేర్, సమీర్, జమీర్,తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు




*కోరుట్ల నవంబర్ 16 ప్రజాజ్యోతి*

మెట్ పల్లి డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అడ్డూరి రాములును కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. డీఎస్పీని శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొంతం రాజం, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్యం రావు, మాజీ కౌన్సిలర్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ డైరెక్టర్లను సన్మానం

## మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు



**జమ్మికుంట, నవంబర్16,ప్రజాజ్యోతి:** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ పాలకమండలి గా నియమితులైన నూతన వైస్ చైర్మన్ డైరెక్టర్లను మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు శాలువాతో సన్మానం చేసి స్వీట్స్ పంపిణీ చేశారు..ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ రైతు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు...రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ పథకాలను రైతులకు అందేలా కృషి చేయాలని నూతన కమిటీకి ఆయన సూచించారు. రైతులకు వ్యాపారులకు హమాలీలకు వారధిలా పనిచేస్తూ వారి సంక్షేమమే లక్ష్యంగా పాలకవర్గం మీరంతా అందుబాటులో ఉండాలని అన్నారు. పార్టీ కష్టకాలంలో వెన్నంటి ఉన్న కార్యకర్తలకు నాయకులకు కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తుంది అనడానికి మార్కెట్ కమిటీ నిదర్శనమని అన్నారు...రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ నాయకత్వంలో మనమంతా పార్టీని ఇంకా ముందుకు తీసుకెళ్లాలని సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి డైరెక్టర్లు ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి ,సునీల్ ,సూర్య, శ్రీపతి రెడ్డి, రాజేశ్వరరావు, శ్రీనివాస్, సదానందం, రషీద్, శ్యాం కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి సలీం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట లో కూలిన ప్రహరీ గోడ తప్పిన పెను ప్రమాదం

## టెలిఫోన్ ఎక్స్చేంజ్ ఆవరణంలో ఘటన



**జమ్మికుంట,నవంబర్ 16,ప్రజాజ్యోతి:** జమ్మికుంట టెలిఫోన్ ఎక్స్చేంజ్ కార్యాలయం కాంపౌండ్ వాల్ అకస్మాత్తుగా కూలిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. జమ్మికుంట టెలిఫోన్ ఇచ్చి సబ్ డివిజన్ ఇంజనీర్ నవీన్ మాట్లాడుతూ, శనివారం మధ్యాహ్నం ఎక్స్చేంజి చుట్టూ ఉన్న ప్రహరీ గోడ అకస్మాత్తుగా కూలిపోవడం జరిగిందని ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని ఆయన తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కాంపౌండ్ వాల్ కొంచెం శిథిలావస్థకు చేరిందని అయినప్పటికీ ఉన్నఫలంగా ఒకేసారి మొత్తం కాంపౌండ్ వాల్ కూలిపోవడం విస్మయానికి గురిచేసిందని ఆయన తెలిపారు. ఘటన స్థలాన్ని డీజీఎం అజయ్ డి ఈ హరి సింగ్ పరిశీలించారని త్వరలోనే నూతన కాంపౌం డ్ వాల్ నిర్మించడానికి అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన టెలిఫోన్ ఎక్స్చేంజ్ కాంపౌండ్ వాల్ ఉన్నపలంగా కోల్పోవడం ఆశ్చర్యంగా ఉందని పట్టణ ప్రజలు అంటున్నారు.

# అట్రాసిటీ కేసుల పై విచారణ చేసిన ఎసిపి శ్రీనివాస్ జీ.



**జమ్మికుంట, నవంబర్ 16ప్రజాజ్యోతి:** జమ్మికుంట పట్టణంలో , జమ్మికుంట మండలం లోని నగురం గ్రామాలలో కులం పేరుతో దూషించినట్లు బాధితులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా హుజరాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి శనివారం విచారణ చేపట్టారు. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, పట్టణంలోని పద్మశాలి వాడలో నివాసం ఉంటున్న ఈర్ల రజిత ను తన ఇంటి పక్కన నివాసముంటున్న మడిపల్లి అనిల్ అనే వ్యక్తి కులం పేరుతో దూషించినట్లు ఫిర్యాదు చేయగా శనివారం ఏసిపి విచారణ చేపట్టారు. అలాగే మండలంలోని నగురం గ్రామంలో కవ్వంపల్లి లలిత అనే మహిళ తనను కులం పేరుతో దూషించిందని అదే గ్రామానికి చెందిన పాశికంటి రాణి తిరుపతి ల పై ఫిర్యాదు చేయగా శనివారం ఏసీబీ గ్రామంలో విచారణ చేపట్టారు... సెప్టెంబర్ 30వ తేదీన వీరిపై నగరం గ్రామానికి చెందిన కవ్వంపల్లి లలిత జమ్మికుంట పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేసింది...తను ఒక మహిళా సంఘం గ్రూపుకు మొదటి లీడర్ గా ఉన్నానని నాకు తెలియకుండా మా గ్రూపు స్టాంపును తయారుచేసి నకిలీ సంతకం చేసి 1,40,000 నిధులు బ్యాంకు నుండి పాసికంటి రాణి డ్రా చేసుకున్నట్లు తెలుసుకొని ఆమెను నిలదీయగా ఆమె ఆమె భర్త తిరుపతి కలిసి తనను కులం పేరుతో దూషించినట్లు పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై శనివారం ఏసీపీ విచారణ చేపట్టారు.



# ఘనంగా జాతీయ పత్రికా దినోత్సవం



**జమ్మికుంట, నవంబర్16,ప్రజాజ్యోతి:** జమ్మికుంట పట్టణంలోని జమ్మికుంట ప్రెస్ క్లబ్ (టిడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో జాతీయ పత్రిక దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పాత్రికేయుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పత్రిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి దొడ్డే రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రాల్లో ప్రభుత్వాలు చేస్తున్న అనేక ప్రజా సంక్షేమ పథకాలను, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజలకు ప్రభుత్వానికి తెలియజేస్తూ ప్రభుత్వాలకు ప్రజలకు వారదులుగా ఉంటున్న జర్నలిస్టులు అనేక మంది కుటుంబాలను వదిలేసి వార్త సేకరణ ధ్యేయంగా అనేక ఒడిదొడుకులు, కష్టాలు ఉన్నాకానీ పేద ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశంతో పత్రికరంగాన్ని ఎంచుకున్న అనేకమంది సీనియర్ పాత్రికేయులు సమాజంలో తమ వంతు పాత్ర పోషిస్తున్నారని అన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పైన కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి పెట్టి జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు, సౌడమల్ల యోహాన్, ఏబూసి సంపత్ లు,భూపతి సంతోష్ జిల్లా నాయకులు అరికిల భానుచందర్, ఎండి కాజా ఖాన్,కొండ విజయ్, కందుకూరి రాజు, రచ్చ రవి కృష్ణ, కె.వంశీ తదితరులు పాల్గొన్నారు.

# పదవి ఇవ్వకపోగా బాధపెట్టారు...

**–సోషల్ మీడియాలో గోరుమంతల ప్రవీణ్ పెట్టిన మెసేజ్ వైరల్**

**–నమ్మిన సిద్ధాంతమే మోసం చేసింది**

**–దిగ్భ్రాంతిలో గోరుమంతల ప్రవీణ్**





**మెట్ పల్లి నవంబర్ 16,ప్రజాజ్యోతి:** గత పది సంవత్సరాల క్రితం నుండి పనిచేస్తున్నటువంటి క్రియాశీలి నాయకులను వదిలేసి,అహర్నిశలు కష్టపడి పార్టీ బలోపేతానికి కృషిచేసిన నాయకుల నమ్మకాలను వమ్ము చేసే విధంగా నామినేటెడ్ పదవులు ఇవ్వలేదని ఓ సీనియర్ నాయకుడు బాధపడ్డా విధానం కాంగ్రెస్ శ్రేణులను దిగ్భ్రాంతికి లోను చేసింది. ఇటీవల మెట్పల్లి మండలానికి మార్కెట్ కమిటీ పదవులు వచ్చిన విషయం విధితమే. మెట్ పల్లి మండలంలోని వేంపేట్ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ గోరుమంతల ప్రవీణ్ అహర్నిశలు కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన విషయాన్ని గుర్తించి తనకి కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ ఇప్పిస్తానని మోసం చేశాడని ప్రవీణ్ మాట్లాడిన మాటలు నెట్టింట వైరల్ గా మారాయి. గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సొంత పనులను పక్కనపెట్టి, ప్రజలకు న్యాయం జరిగే విధంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టి ఎన్నో సార్లు ముందస్తు అరెస్టు అయ్యానని,అలాగే ఎన్నో అక్రమ కేసులలో ఇరుక్కొని ప్రస్తుతం కూడా కోర్టులకు హాజరవుతున్నాడు. దీనివల్ల ఆర్థికంగా మానసికంగా ఎన్నో విధాలుగా ప్రవీణ్ బాధపడుతున్నాడు. అయితే గత ఆరు నెలల నుండి మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా గోరుమంతల ప్రవీణ్ నియమిస్తున్నట్లు బహిరంగంగానే ప్రకటించిన నాయకులు వైస్ ప్రెసిడెంట్ బాధ్యతలు అప్పగించడంలో మోసపూరితంగా వ్యవహరించారని సోషల్ మీడియా వేదికగా ప్రవీణ్ పెట్టిన పలు మెసేజ్ లు కాంగ్రెస్ శ్రేణుల్లో ప్రశ్నార్థకంగా మిగిలిందనే చెప్పొచ్చు. తన పేరు కాకుండా ఇంకెవరో పేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా వినిపించడంతో ప్రవీణ్ దిగ్భ్రాంతికి గురైనట్లు తెలుస్తోంది. నమ్మిన సిద్ధాంతం కోసం నమ్మిన నాయకుల కోసం పనిచేసిన ప్రవీణ్ కి జరిగిన చేదు అనుభవానికి పలువురిని దిగ్భ్రాంతికి గురి చేసింది. ధైర్యం ఇవ్వాల్సిన నాయకులే సోషల్ మీడియాలో ప్రవీణ్ పెట్టిన మెసేజ్ లకి ఎందుకు సోషల్ మీడియాలో మెసేజ్ లు పెడుతున్నారని నాయకుడికి ఉండాల్సిన లక్షణాలు మీకు లేవని ఫోన్ కట్ చేశారని కాంగ్రెస్ శ్రేణులతో బాధ పడినట్లు తెలుస్తుంది. అహర్నిశలు కష్టపడి కాంగ్రెస్ పార్టీ కోరుట్ల ఇన్చార్జి జువ్వాడి నర్సింగారావు వెంబడే ఉన్న తనని నట్టేట ముంచారని ఎద్దేవ చేశాడు. తనకు జరిగిన అన్యాయానికి కోరుట్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బీసీ,ఎస్సీ, మైనార్టీ వర్గాలతో బహిరంగ సభను ఏర్పాటు చేసి కార్యకర్త అంటే ఏంటో తెలిసేలా చేస్తానని మనకు జరిగిన అన్యాయాన్ని ఇంకెవరికి జరగకుండా ముందుంటానన్న మాటలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా సిద్ధాంతానికి కట్టుబడి ఉండి తమ నాయకుడిని గెలుపు దిశగా నడిపించిన కార్యకర్తకి జరిగిన అన్యాయం కాంగ్రెస్ శ్రేణుల్లో ఓ ప్రశ్నగా మిగిలినట్లే అనిపిస్తుంది.